రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# జాతీయ భద్రతా అంశాలను ప్రాంతీయ ప్రజాభిప్రాయం ద్వారా నిర్ణయించ వచ్చా?

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

ఆం ఆద్మీ పార్టీకి (ఎ.ఎ.పి.) చెందిన ఒక సీనియర్ నాయకులు కాశ్మీరు లోయలో సైనికదళాలు ఉండాలా, వద్దా అనే విషయాన్ని ప్రజాభిప్రాయ సేకరణ (రెఫరెండం) ద్వారా నిర్ణయించ వచ్చని సలహా ఇచ్చారు. జమ్మూ-కాశ్మీరు ప్రాంతంలో ప్రజలు భారత దేశంతో ఉండాలనుకొంటున్నారా, లేదా అనే విషయాన్ని ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా నిర్ణయించాలని అదే నాయకుడు రెండేండ్ల క్రితం సలహా ఇచ్చారు.

సర్దార్ పటేల్ గారు రాష్ట్రాల సమీకరణ విషయాన్ని నిర్వహించారు. దానికి మినహాయింపు ఉన్నది. జమ్మూ-కాశ్మీరు కు చెందిన విషయాలను ఎక్కువగా పండిట్ జవహర్లాల్ నెహ్రు నిర్ణయించారు. జమ్మూ-కాశ్మీరు విషయంలో ఆరోజు జరిగిన దుర్నిర్వహణ ఈ రోజుకి కూడా దాని ప్రభావం చూపుతూనే ఉన్నది. ఆ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాతిపదిక కల్పించడమే కాకుండా, 'ప్రజాభిప్రాయానికి అనుగునంగా' అన్న భావం నెహ్రు గారి సలహానుండి ఉత్పన్నమైనది. ఈ సిద్ధాంతాన్ని భారత దేశంలో కలిసిన మరే రాచరిక ప్రాంతానికీ ఆపాదించలేదు. పాకిస్తాను ప్రతిపాదించిన 'ప్రజాభిప్రాయసేకరణ' అనే అంశాన్ని అంతర్జాతీయంగా పాకిస్తాను తప్పుగా ఆక్రమించిన కాశ్మీరు (పి.ఒ.కె.) కు మాత్రమే ఆపాదించెప్పటికి తల ప్రాణం తోకకొచ్చింది. ఈ రోజు ప్రజాభిప్రాయం అనేది అంతర్జాతీయ ప్రతిపాదనలోగానీ, ఐక్య రాజ్య సమితి ప్రక్రియలోగానీ, భారత-పాకిస్తానుల ద్విపాక్షిక చర్చల్లో గానీ ఒక ముఖ్యమైన అంశంగా లేదు.

భారత రక్షణ వ్యవహారాలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నాయి. ఇది రాష్ట్ర పరిదిలోగానీ, మునిసిపాలిటీ పరిదిలోగానీ ఉన్న అంశం కాదు. భారత సార్వభౌమత్వాన్ని కాపాడాల్సిన ప్రధాన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. భారత ప్రభుత్వం యొక్క ప్రధాన కర్తవ్యం భారత సార్వభౌమతాన్ని, సమైక్యతను కాపాడడమే. కాశ్మీరు అనేది పాకిస్తానుకి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ప్రధాన చర్చనీయంశంగా

మిగిలింది. కాశ్మీరు భారత దేశంలో అంతర్భాగం అనే అంశాన్ని అది ఇప్పటికీ జీర్ణించుకో లేకున్నది. దీనిని అంతర్జాతీయ అంశం చేయడానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. సాధారణ యుద్ధాల్లో ఓడింపబడడంతో, గత రెండున్నర దశాబ్ధాలుగా సరిహద్దు ఔతలనుంది ఉగ్రవాదుల ద్వారా పరోక్ష దాడులకు పాల్పడుతున్నది. మన దేశంలో యువకులను తప్పుదారి పట్టించిన, వారితో కూడిన ఉగ్రవాద స్థావరాలను పెంపొందిస్తున్నది.

శ్రీ అటల్ బేహారి వజ్పాయీ గారు ప్రకటించినట్టు అన్నీ అంశాలనూ 'మానవత్వం' పరిదిలో పరిష్కరిస్తాము అనే సిద్ధాంతానికి బీజేపి కట్టుబడి ఉన్నది. ఈ తత్వానికనుగునంగా జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలో ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడం, ఉగ్రవాద స్థావరాలను విస్చిన్నం చేయడం, ప్రజలకు శాంతి, సౌలభ్యం, సుఖ జీవనాన్ని కల్పించడం మన కర్తవ్యం. ఈ ప్రాంతం నుండి సైనికదళ తరలింపును ఈ ఆశయాన్ని సాధించిన తరువాత మాత్రమే ఆలోచించవచ్చు. అప్పటివరకు జమ్మూ-కాశ్మీరును భౌగోళికముగాను, అక్కడి ప్రజలను కాపాడేందుకు గాను సైనిక దళం అక్కడ ఉండడం అవసరం.

ఇప్పటివరకు కాశ్మీరు లోయను సైన్యరహిత ప్రాంతం చేయాలని పాకిస్తాను మాత్రమే కోరుతున్నది. కొన్ని వేర్పాటువాద కూటములు కూడా దీనికి వత్తాసు పలుకుతున్నాయి. ఇప్పుడు దేశ ఆశయాలను పెంచి పోశించాల్సిన ఎ.ఎ.పి. లాంటి పార్టీలు కూడా భారత దేశ అవసరాలకు వ్యతిరేకంగా ఆలోచించడం శోచనీయం. దేశ రక్షణకు సంబంధించిన విషయాలను ప్రజా ప్రేరేపణకోసమో, లేక ప్రజాభిప్రాయ సేకరణ ద్వారానో నిర్ణయించలేము. వాటిని రక్షణ అంశాల ఆధారంరంగానే నిర్నయించగలము. ఎప్పటివరకైతే ఉగ్రవాద శిభిరాలు జమ్మూ-కాశ్మీరులో కొనసాగుతాయో, అప్పటివరకు సైనికదళం అక్కడ ఉండాల్సిన అవసరం ఉన్నది.

ఇప్పుడు నా చివరి ఆలోచనకు వస్తాము – క్షణికావేశంలో, కొన్ని పరిస్తితుల ప్రాబల్యం వలన వెలుగులోకి వచ్చే పార్టీలు సిద్ధాంతపరమైనవి కాకవోవచ్చు. వారు వారి ఎదుడుగుదల ప్రక్రియలో సిద్ధాంతాలను పునికిపుచ్చు కొంటారు. ఇవి చాలా క్రియాశీలకత లోపించిన, గంభీరమైన సమస్యలకు దారితీస్తాయి. ఎ.ఎ.పి. కి చాలా విషయాలు, వివాదాలపై సరిన సిద్ధాంతపటిమ లేదు. గత ఎన్నికల తరువాతనే వారి నాయకుల నుండి వారు మూలాలు విమానాశ్రయాల, ప్రకృతి వనరుల ప్రైవేటీకరణ, దేశ భద్రత విషయాల్లో మేతక వైఖరి, ఎక్కువ పన్నులకు సోపానాలు అయ్యే పెద్ద ఎత్తున రాయితీలు అన్న విషయం

సూచనమాత్రంగా వెలువడుతున్నాయి. గత పది రోజుల్లో ఆ పార్టీ ప్రభుత్వం లాంచనప్రాయమైన చర్యలుతప్ప, నిజమైన చర్యలేవీ తీసుకోలేదు. ఆ పార్టీలో ఉన్న మేధావులు ఈ ప్రక్రియను తిరగవ్రాస్తారని భావిస్తున్నాను. అలాకాకుంటే మున్ముందు వారు పెరగడంకంటే దిగజారడం ఎక్కువగా కనిపిస్తుంది.

✲ ✲ ✲ ✲ ✲